కోనరావుపేటలో చిరుతపులి సంచారం

- భయాందోళనలో ప్రజలు
- రక్షణ కల్పించాలని విన్నపం

కోనరావుపేట, జనవరి 27: మండల కేంద్రంలోని మల్కపేట రిజర్వాయర్ బండ్-2 కట్ట వద్ద ఉన్న వ్యవసాయ క్షేత్రాల్లో చిరుతపులి సంచరించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన గంగసాని రమణారెడ్డి, కముటం ఆనందం రైతులు బండ్-2 కిందిభాగాన పంటపొలాలు ఉండగా, వేకువజామున పంట పొలానికి నీరందించేందుకు వెళ్లారు. ఈ క్రమంలో అక్కడే చిరుతపులి కాలిముద్రలు కనిపించినట్లు తెలిపారు. చిరుతపులి కాలిముద్రలు నిజామాబాద్ పరిధిలోని తుర్కపినగర్ వరకు ఉన్నట్లు పేర్కొన్నారు. దీంతో అటుగా వెళ్లేందుకు రైతులు భయాందోళన చెందుతున్నారు. గతంలో కూడా మల్కపేట రిజర్వాయర్ వద్ద చిరుతపులి సంచరించింది. మళ్లీ ఇప్పుడు చిరుతపులి కాలిముద్రల కనిపించడంతో అటవీశాఖ అధికారులు కాలిముద్రలను పరిశీలించి, రక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రశ్నిస్తే దాడులు చేయడమేంటి?

- ఎమ్మెల్యే పల్లాపై కాంగ్రెస్ దాడి సిగ్గుచేటు
- బీఆర్ఎస్ రాష్ట్ర నేత కంచర్ల రవిగౌడ్

సిరిసిల్ల టౌన్: తెలంగాణ భవన్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నేత కంచర్ల రవిగౌడ్

సిరిసిల్ల టౌన్/ముస్తాబాద్, జనవరి 27: ఇందిరమ్మ పాలన అంటే ప్రశ్నించే వారిపై దాడులు చేయడమేనా అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ విమర్శించారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్, ముస్తాబాద్ మండల కేంద్రాలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశాల్లో ఆయన మాట్లాడారు. జనగామ నియోజకవర్గంలోని ఎర్రగుంట తండాలో నిర్వహించిన ప్రజా పాలనలో హామీలు అమలు చేయాలని కోరిన ఎమ్మెల్యేపై కాంగ్రెస్ నేతలు దాడి చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జి చేయడం బాధాకరమన్నారు. హామీలు అమలు చేయమంటే.. దాడులు చేసి కార్యకర్తలను అరెస్ట్ చేయడమేంటని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలు అమలయ్యే వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని స్పష్టం చేశారు. పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంపై నిరంతర పోరాటం చేస్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ముష్కం అనిల్‌గౌడ్, శ్రీకాంత్, సంపత్, నిఖిల్, అక్రమ్, ఆసిన్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public is hereby informs my client Aneefa Bee w/o. Shaik Sharfoddin, age. 58 Years, Occ: Household, R/o. Singaram village, Yellareddypet mandal, Rajanna Siricilla district.

my client on the 15 September 2024 while travelling from singaram to yellareddypet mandal, by auto riksha the Original documents i.e. Regd.Sale deed Document No. 3075/2010 dated 20-5-2010 this Original Regd. Sale deed link document No. 1876/2001 dated 11-12-2001 registered at SRO Siricilla. she forgot the above said link document No 1876 of 2001 dated 11-12-2001 lost in auto riksha, thereafter my client not traced-out, if any one find above documents, we humbly request to all please hand to my client or my office and reward will be paid.

Sd/- **Vemula Naresh,** Advocate
Siricilla. Cell: 9949009587

చట్టాలపై అవగాహన

ముస్తాబాద్, జనవరి 27: మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సహాయం, కుటుంబ తగాదాలు, రైతులు-సాగు చట్టాల సాయం, ఎఫ్ఐఆర్, సైబర్ క్రైమ్, ఫోక్సో కేసులు, తదితర చట్టాల గురించి వివరించారు. ఇక్కడ న్యాయవాది సంతోష్‌రెడ్డి, మండల పారాలీగల్ వలంటర్ సంతోష్, లీగల్ వలంటీర్లు లావణ్య, భార్గవి, సంజన, చందన, హెచ్ఎం రవీందర్, ఉపాధ్యాయులు ఎల్లారెడ్డి, జోష్న, జ్యోతిరాణి, తదితరులు ఉన్నారు.

ఆశ్రమ పాఠశాలలో ఖాకీ కిడ్స్

కోనరావుపేట, జనవరి 27: మండల కేంద్రంలోని ఆశ్రమ బాలుర పాఠశాలలో ఖాకీ కిడ్స్ కార్యక్రమాన్ని కానిస్టేబుల్ అభిషేక్ నిర్వహించారు. విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్‌లో నేరాలపై అవగాహన కల్పించారు. మొబైల్ ఓటీపీ, లింకుల ద్వారా జరుగుతున్న మోసాల గురించి వివరించారు.

అర్జీలు సత్వరమే పరిష్కరించండి

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా
- ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ

ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, జనవరి 27: ప్రజావాణికి వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ భీమ్యానాయక్‌తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా, ప్రజావాణికి మొత్తం 152దరఖాస్తులు వచ్చాయి.

గోదాము నిర్మించండి

బోయినపల్లి మండలం నర్సింగాపూర్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవనం, గోదాం నిర్మించేలా చూడాలని గ్రామ రైతులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని సర్వే నంబర్‌లో గల ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టాలని కోరారు. అలాగే అర్హులందరికీ రుణమాఫీ చేయాలని పలువురు రైతులు కలెక్టర్‌ను కోరారు. ఇక్కడ గ్రామస్తులు కే చంద్రమౌళి, ఆర్ సత్యనారాయణ, నాగలక్ష్మి, సిద్దంకి శంకరయ్య, నారాయణ, సీతారామ రైతు సేవా సంఘ సభ్యులు ఉన్నారు.

కోతుల సమస్యలు పరిష్కరించండి

సిరిసిల్ల మండలం పెద్దూరులో కోతుల బెడద ఎక్కువైందని, వెంటనే సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. మూడేండ్లుగా కోతుల బెడదతో చాలా ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. ఇండ్లల్లోకి చొరబడి నానా హంగామా చేస్తున్నాయని, పలువురిపై దాడులు సైతం చేశాయన్నారు. సమస్యకు పరిష్కారం చూపాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా ఎవరూ పట్టించు కోవడం లేదన్నారు. ఇక్కడ గ్రామస్తులు కరుణాకర్‌గౌడ్, బీ అంజు, జీ మధు, ఎస్ మధు, జీ రేవంత్ ఉన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి

ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లిలో గల ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అధికారులు స్పందించి సదరు భూమిని కాపాడాలని సోమవారం కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాకు గ్రామస్తులు వినతిపత్రం అందించారు. భూమిని కబ్జాదారుల నుంచి కాపాడి గ్రామ అభివృద్ధికి వినియోగించాలని కోరారు.

వృద్ధురాలి వీల్‌చైర్

సిరిసిల్ల పట్టణానికి చెందిన మేరుగు విజయ చాలా రోజులుగా నడవలేక ఇబ్బంది పడుతుండగా, సోమవారం ప్రజావాణికి వచ్చింది. తన దరఖాస్తును కలెక్టర్‌కు అందజేసింది. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మీరాజం వృద్ధురాలు విజయకు వీల్‌చైర్ అందజేశారు.

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి

గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేటకు చెందిన బైరగోని విజయ్‌గౌడ్ (దివ్యాంగుడు) తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశాడు. తనకు ఎలాంటి ఆస్తులు లేవని, అద్దె ఇంట్లో ఉంటున్నానని తెలిపాడు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోగా, లిస్టులో తన పేరు రాలేదని వాపోయాడు. పలుమార్లు అధికారులకు దరఖాస్తులు సమర్పించినా ఫలితం లేదన్నారు.

ప్రజల రక్షణ కోసం మీ కోసం

ముస్తాబాద్, జనవరి 27: చిప్పలపల్లిలో సోమవారం రాత్రి ఎస్ఐ గణేశ్ ఆధ్వర్యంలో మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి హాజరై, మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు అధికమైనట్లు తెలిపారు. ఎవరైనా సైబర్ మోసానికి గురయితే వెంటనే 1930నంబర్‌కి కాల్ చేయాలని సూచించారు. సీసీ కెమెరాల ఆవశ్యకత, మహిళ రక్షణ, చట్టాలు, పోలీస్ అక్క కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.

అక్రమంగా మట్టి తరలింపు

ఎల్లారెడ్డిపేట, జనవరి 27: అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. బొప్పాపూర్‌లోని జక్కుల చెరువు సమీపంలో అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న సమాచారం తెలుసుకుని జేసీబీ, ట్రాక్టర్‌ను సీజ్ చేశామన్నారు. మైనింగ్, రెవెన్యూ అనుమతులు లేకుండా మట్టిని, ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ బోయిని రాంచందర్ హెచ్చరించారు.

రాముడి విగ్రహ ధ్వంసంపై ఆందోళన

మానేరు వంతెనపై సిరిసిల్ల -సిద్దిపేట రహదారిపై రాస్తారోకో చేస్తున్న ఏబీవీపీ, బీజేపీ నాయకులు

సిరిసిల్ల రూరల్, జనవరి 27: తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామంలో రాముడి విగ్రహ ధ్వంసపై ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. గ్రామంలోని కేసీఆర్‌నగర్ డబుల్ బెడ్రూం కాలనీలో హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసేందుకు తీసుకువచ్చిన విగ్రహాలను దుండగులు ధ్వంసం చేసిన ఉదంతం సోమవారం వెలుగులోకి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ, హిందూసంఘాల నాయకులు ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన చేశారు. రాముడి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులను సముదాయించారు. అదే విధంగా మానేరు వంతెనపై సిరిసిల్ల -సిద్దిపేట రహదారిపై ధర్నా చేశారు. కాగా, కేసీఆర్ కాలనీలో రాముడి విగ్రహం ధ్వంసం జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపింది. ఇక్కడ బీజేపీ మండలాధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్‌రావు, పట్టణాధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, ఏబీవీపీ నేత రంజిత్, బీజేపీ, ఏబీవీపీ నాయకులు, తదితలు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.

NT-327012-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

హామీలు అమలు చేయడమే లక్ష్యం

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ
- పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

నీసీరోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

ఇల్లంతకుంట రూరల్, జనవరి27: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. పొత్తూరు, కందికట్కూర్, ఇల్లంతకుంట, వల్లంపట్ల, కిష్టారావుపల్లి, అనంతారం, ముస్కాన్‌పేట, సోమారంపేట, పెద్దలింగాపూర్, దాచారం, అనంతగిరి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు సోమవారం ఆయన భూమిపూజ చేసి, మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను అమలు చేస్తామన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భూంపెల్లి రాఘవ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఐరెడ్డి చైతన్యమహేందర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, నేతలు పసుల వెంకటి, అంతగిరి వినయ్, తదితరులు పాల్గొన్నారు.

మహిళకు అరుదైన శస్త్ర చికిత్స

వేములవాడ, జనవరి 27: వేములవాడ ఏరియా దవాఖానలో రాళ్లపేటకు చెందిన ఓ మహిళకు(53) రొమ్ముగడ్డకు సంబంధించి అరుదైన శస్త్ర చికిత్స చేసినట్లు దవాఖాన సూపరింటెండెంట్, సీనియర్ సర్జన్ డాక్టర్ పెంచలయ్య సోమవారం తెలిపారు. ఫిల్లోడ్స్ టూమర్ అనే ప్రత్యేక అరుదుగా ఇచ్చే మత్తు ద్వారా చికిత్స చేసినట్లు తెలిపారు. మత్తు వైద్య బృందం డాక్టర్లు తిరుపతి, సిద్దార్థ్, ఇతర సహాయక సిబ్బంది కలిసి రీజినల్ తొరసిక్ ఎపిడ్యూరల్ అనే పద్ధతిలో మత్తు మందు ని పంపి రోగికి ఆపరేషన్ సమయంలో, దవాఖానలో ఉన్నన్ని రోజులు నొప్పి తెలియకుండా చికిత్స అందించామని తెలిపారు. ఇక్కడ డాక్టర్లు రాజేంద్ర, జెస్సీ, రత్నకుమారి, సిబ్బంది ఝాన్సీ, బ్లోసం, తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేటలో చోరీ

ఎల్లారెడ్డిపేట, జనవరి 27: మండల కేంద్రానికి చెందిన బందారపు రేవతి ఇంట్లో చోరీ జరిగింది. ఇంటికి తాళం వేసి ఉన్నా.. దుండగులు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. బీరువాలోని ఆరు తులాల బంగారు ఆభరణాలు, ₹30వేల నగదు ఎత్తుకెళ్లారు. ఈ మేరకు బాధితురాలు రేవతి ఠాణాలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

కాపర్‌వైర్..

ఎల్లారెడ్డిపేట, జనవరి 27: మండల కేంద్రంలోని కేశవపెరుమాండ్ల స్వామి ఆలయం వద్ద మండల కేంద్రానికి చెందిన పలువురు రైతుల బోర్‌బావుల వద్ద నుంచి కాపర్ వైర్‌ను దుండగులు ఎత్తుకెళ్లారు. కొన్నె మల్లయ్య, సిరిసిల్ల పరశురాములు, దీటి మల్లయ్యకు సంబంధించిన సుమారు 300గజాల వైరు, కేశవపెరుమాండ్ల స్వామి ఆలయం, మడలేశ్వర ఆలయం వద్ద నుంచి 150 మీటర్ల వైర్ చోరీకి గురైనట్లు రైతులు తెలిపారు. కాపర్‌వైర్‌ను దొంగిలించి పాత ఇనుప సామగ్రి దుకాణాల్లో అమ్ముతున్నట్లు చెప్పారు.

ఆర్థిక ఇబ్బందులతో బలవన్మరణం

ఇల్లంతకుంట రూరల్, జనవరి27: రహీంఖాన్‌పేట పరిధిలోని ఎర్రనర్సుపల్లికి చెందిన పర్స రాములు(52) ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రాములుకు గ్రామంలో రెండెకరాల వ్యవసాయ భూమి ఉన్నది. హైదరాబాద్‌లోని బోయినపల్లి కూరగాయల మార్కెట్‌లో పని చేసేందుకు నెల క్రితం వెళ్లాడు. రాములు రెండేండ్ల క్రితం కూతురు పెండ్లి చేయడం, ఇటీవలే ఇల్లు నిర్మించడంతో అప్పులయ్యాయి. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం స్వగ్రామానికి వచ్చాడు. సోమవారం వ్యవసాయ పొలంవద్దకు వెళ్లివచ్చాడు. తర్వాత తన ఇంటి వెనకాలో ఉన్న కుర్మ సంఘం వద్ద గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా, మృతదేహాన్ని సిరిసిల్ల ఏరియా ఆస్పత్రిలోని మార్చురీలో భద్రపర్చారు. ఇప్పటి వరకు ఫిర్యాదు అందలేదని ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

ఎల్లారెడ్డిపేట, జనవరి 27: మండలంలోని పలు గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించారు. సిరిసిల్ల డీటీఎఫ్ ఎస్ఐ శైలజ, ఎక్సైజ్ ఎస్ఐ ప్రణీత్‌గౌడ్ ఆధ్వర్యంలో అల్మాస్‌పూర్, బుగ్గరాజేశ్వరతండా, దేవునిగుట్టతండా, గుంటపల్లి చెరువుతండాలో సోమవారం దాడులు చేసి 300లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 30లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి, పది మందిని తహసీల్దారు రాంచందర్ ఎదుట ఏడాదికి ₹10లక్షల పూచీకత్తుతో బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఇక్కడ సిబ్బంది సర్దార్‌అలీ, రాజు, మల్లేశ్, కిశోర్‌కుమార్, కృష్ణకాంత్, యోగివర్మ, లలిత, శంకర్, సుమన్, రాకేశ్, శ్రీనివాస్, సాయికృష్ణ, రూప ఉన్నారు.

జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపిక

వేములవాడ రూరల్, జనవరి 27: బెంగుళూరులో వచ్చే నెల ఫిబ్రవరి 11నుంచి 17 వరకు జరుగబోయే జాతీయ సమైక్యత శిబిరానికి సిరిసిల్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్ గడప సాయిచరణ్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా సోమవారం సాయిచరణ్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ కే శారద, శకుంతల, అధ్యాపకులు అభినందించారు.

సృజనాత్మకతను వెలికితీయాలి

తెలంగాణ చౌక్, జనవరి27: విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసి వారిలో సాంకేతిక పెంపొందించాలని జిల్లా సైన్ అధికారి దేవయ్య పేర్కొన్నారు. సిరిసిల్ల పట్టణంలోని వెంకంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై, మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 12పాఠశాలల్లో రోబోటిక్ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. 643మంది విద్యార్థులకు శిక్షణలో ప్రాథమిక సూత్రాలను నేర్పించడంతోపాటు సర్టిఫికెట్లు, రొబోటిక్స్ కిట్స్ అందజేసినట్లు తెలిపారు. ఇక్కడ ఎంఈవో రఘుపతి, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఆయాశాఖల అధికారులతో సమీక్షా సమావేశం

ఇల్లంతకుంట రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

కలెక్టరేట్, జనవరి 27: జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై సోమవారం సమీకృత కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ భీమ్యానాయక్, ఆయాశాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, షెడ్యూల్ ప్రకారం పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. వొకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3నుంచి 22వరకు ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే ఇంటర్ పరీక్షలు మార్చి 5 నుంచి 25వరకు ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఫస్టియర్‌లో 5,065మంది, సెకండియర్‌లో 4,245 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్షల నిర్వహణకు జిల్లాలో మొత్తం 16 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణపై విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శ్రీనివాస్, డీఈవో జగన్మోహన్‌రెడ్డి, డీఎంహెచ్‌వో డా రజిత పాల్గొన్నారు.

డోర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాజన్నసిరిసిల్ల (డోర్స్) ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో డోర్స్ ఫౌండర్, చైర్మన్ అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్, అసోసియేషన్ బాధ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఇక్కడ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి శేషాద్రి, ట్రెజరర్, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసచారి, వైస్ ప్రెసిడెంట్స్, జడ్పీ సీఈవో వినోద్, ఎస్డీసీ రాధాభాయ్, డీసీవో రామకృష్ణ అసోసియేషన్ బాధ్యులు, తదితరులు ఉన్నారు.

పట్టుదలతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలి

ఇల్లంతకుంట రూరల్, జనవరి27: విద్యార్థులు పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సూచించారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఐఐటీ, జేఈఈ ఆన్‌లైన్ ఫౌండేషన్ క్లాసులను మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి సోమవారం ఆయన ప్రారంభించి, మాట్లాడారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలు, గురుకులాలు, కస్తూర్బా పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన చేస్తున్నామని తెలిపారు. కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు ఐఐటీ, జేఈఈ క్లాసులను అందించనున్నట్లు చెప్పారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. కార్యక్రమంలో డీఈవో జగన్మోహన్‌రెడ్డి, జిల్లా మహిళా, శిశు సంక్షేమాధికారి లక్ష్మీరాజం, ఎంఈవో శ్రీనివాస్‌గౌడ్, పాఠశాల ప్రత్యేకాధికారి శిరీష పాల్గొన్నారు.

'గ్రీవెన్స్ డే'తో సత్వర న్యాయం

- ఎస్పీ అఖిల్ మహాజన్
- 16ఫిర్యాదులు స్వీకరణ

తెలంగాణ చౌక్, జనవరి 27: బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం ఏర్పాటు చేశామని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. సోమవారం ఆయన జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో అర్జీదారుల నుంచి 17 ఫిర్యాదులు స్వీకరించారు. సత్వరమే పరిష్కారం చూపాలని ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులను ఆదేశించారు. భూ, ఆస్తితగాదాల విషయంలో చట్ట ప్రకారం బాధితులకు సత్వర న్యాయం అందించేవిధంగా చూడాలన్నారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిషారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్తులపై కఠిన వైఖరి అవలంబించాలన్నారు. శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామన్నారు. గ్రీవెన్ డే ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ అధికారులకు దృష్టికి తీసుకువస్తే.. సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపుతామని తెలిపారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

ముస్తాబాద్, జనవరి 27: మండల కేంద్రంలో నిరుపేద విద్యార్థుల సౌకర్యార్థం డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిగ్రీ కళాశాల సాధన కమిటీ అధ్యక్షుడు చింతూరు బాలయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని విద్యార్థుల పక్షాన ర్యాలీలు, నిరసనలు, ధర్నాలు చేసిన ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లి డిగ్రీ చేసేందుకు మారుమూల ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం, నేతలు స్పందించి కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. ఇక్కడ నేతలు చుంచు మల్లయ్య, చుంచు చందు, మొక్క మల్లయ్య, బట్టు శ్రీకాంత్, కొల్లూరి విశాల్, మహేశ్, నాగరాజు, సుంచు బాబు, చింతోజి భాస్కర్ ఉన్నారు.

మెరుగైన విద్యుత్ సేవలందిస్తాం

కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న డైరెక్టర్ అంజిరెడ్డి

ముస్తాబాద్, జనవరి 27: వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలందించడమే లక్ష్యమని సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి పేర్కొన్నారు. సిరిసిల్ల పాలకవర్గం మండల కేంద్రాల్లోని కార్యాలయాల్లో వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఇక్కడ ఏఈ విష్ణుతేజ, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

రైతులకు మెరుగైన సేవలందించాలి

కలెక్